తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జులై 7, 2025 | సంపుటి-1 సంచిక-207 పేజీలు-12
The Largest Readers Local Digital Daily

## టమోత!
**ఆఫ్ సెంచరీ దాటి... సెంచరీకి చేరువలో టమాట**
- రైతుల కళ్లల్లో ఆనందం
- సామాన్యుడి కళ్లల్లో కన్నీరు

6



## కస్తూర్బా విద్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు



9

- పాఠశాల పరిశుభ్రంగా ఉండాలి
- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్




సిరి ఫోకస్

# విద్యుత్ శాఖలో ఫైళ్లు మాయం!

### అక్రమాలకు అడ్డాగా మారిన సంగారెడ్డి విద్యుత్ శాఖ



అక్రమాలకు నిలయంగా మారిన సంగారెడ్డి విద్యుత్ శాఖ షాకుల మీద షాకులు ఇస్తుంది..ఒక్కొక్క అక్రమాలు వెలుగులోకి వస్తుండడం, అధికారుల పనితీరు బయటపడుతుండడంతో షాక్‌కు గురవడం ప్రజల వంతు అవుతుంది. జిల్లా కలెక్టర్ మొదలు ఉన్నతస్థాయి అధికారులందరు కొలువుదీరిన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ అవినీతి లీలలు వెలుగులోకి వస్తున్నాయి. 8 నెలలుగా విధులకు రాకున్నా నెలనెలా జీతం తీసుకుంటున్న అధికారి ఒకరు వెలుగులోకి రాగా ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా, ఎలాంటి టెండర్లు లేకుండా ఈఆర్‌వో కార్యాలయంలో భద్రపర్చిన ఫైళ్లను సెలవురోజున లారీలో స్క్రాప్ కింద అమ్మివేసిన ఓ అధికారి ఘనత తాజాగా వెలుగులోకి వచ్చింది. విద్యుత్ కార్యాలయంలో ఓ అధికారి అండదండలతోనే ఈ తతంగం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. గుట్టుచప్పుడు కాకుండా జరిగిన స్క్రాప్ దందాలో ఎందరి చేతులు మారాయి...ఎంత సొమ్ము కూడగట్టారనే విషయాలు ఉన్నతాధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

(సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)

- ఈఆర్ఓ కార్యాలయంలో మాయాజాలం
- నాలుగేళ్ళ ఫైల్స్ స్క్రాప్‌కు తరలింపు
- టెండర్లు, అనుమతులు లేకుండానే అమ్మకం
- సెలవు రోజున చక్కబెట్టిన వ్యవహారం
- అంతా తానై చక్రం తిప్పుతున్న అధికారి
- తోటి సిబ్బంది వారించినా తన పంథా తనదే..
- ఇదేం పెద్ద విషయం కాదంటున్న మరో అధికారి
- నిద్రమత్తులో ఉన్నతాధికారులు

3

మానవ అవశేషాల
## సజావుగా అప్పగించాలి
- డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాల గుర్తింపు
- శిథిలాల తొలగింపు కొనసాగుతుంది
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

2





## రూ.2కోట్ల పరిహారం ఇవ్వాలి
- పరిశ్రమలలో భద్రత కరవు
- పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- కార్మికులకు రక్షణ చర్యలేవీ
- బీఆర్ టియు స్టేట్ జనరల్ సెక్రెటరీ మారయ్య

2


గులాబీ గూటికి
## హస్తం నేతలు!

**పార్టీ మారుతున్న మెదక్ కాంగ్రెస్ నాయకులు**

- నేడు మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సమక్షంలో చేరిక
- మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి నేతృత్వంలో చేరిక

మెదక్ నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగలనుంది. నియోజకవర్గంతో పాటు మెదక్ పట్టణంలోని పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్‌ను వీడి కారెక్కనున్నారు. గతకొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ లో నెలకొన్న విబేధాలు, అంతర్గత కలహాల వల్ల పలువురు పార్టీ మారే యోచనలో ఉండగా దాన్ని నిజం చేస్తూ సోమవారం బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ సమక్షంలో గులాబీ జెండా వేసుకోనున్నారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేంద ర్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని పలువురు బీఆర్ఎస్‌లో చేరనున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)




4





# మృతుల కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇవ్వాలి

## బిఆర్‌టియు స్టేట్ జనరల్ సెక్రెటరీ మారయ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 6 (సిరి న్యూస్):** పాశమైలారం సిగాజీ పరిశ్రమలో జరిగిన ప్రమాద స్థలాన్ని మృతుల మృతదేహాల వెలికితీత కార్యక్రమాన్ని పరిశీలించి ప్రమాద ఘటన జరిగిన ప్రాంతాన్ని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో నీ ఫోటోలు పాశ మైలారం సిగాజీ పరిశ్రమ ప్రాంతాన్ని, సహాయక చర్యలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బి ఆర్ టి యు స్టేట్ జనరల్ సెక్రెటరీ వేముల మారయ్య మాట్లాడుతూ పరిశ్రమల లో కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, మృతి చెందిన మృతులకు 2 కోట్ల ఎక్స్ గ్రేషియా అందజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున 1 కోటి కేంద్ర ప్రభుత్వం తరపున ఒక కోటి అందజేయాలని, క్షతగాత్రులకు 50 లక్షల రూపా యలు అందజేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రాష్టంలో దేశంలో ఎలాంటి సంఘటనలు జరిగిన దానికి బాధ్యత వహించాల్సింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని అన్నారు. ఈ ప్రమాద ఘటనలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కొట్టొచ్చినట్టుగా కనబడుతుందన్నారు. ఈ ప్రమాదానికి కారకులైన యాజమాన్యం ప్రభుత్వ అధికారులపై కేసులు నమోదు చేసి రిమాండ్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృతులకు కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించడం జరిగింది. కానీ ఇప్పటివరకు కేవలం లక్ష రూపాయలే అందజేయడం జరిగింది. మిగతా నష్టపరిహారాన్ని కూడా వెంటనే అందజేయాలి. మృతుల కు అందజేసిన లక్ష రూపాయలు మృతదేహాలను తీసుకపోవడానికి ఖర్చులకు సరిపోవు అని అన్నారు. పరిశ్రమలపై ప్రభుత్వం నియంత్రణ చేయడంలో ఈ ఘటనతో విఫలమయ్యిందన్నారు. పరిశ్రమలకు అనుమతులు ప్రభుత్వాలు ఇస్తా రాజ్యాంగ వ్యవహరించడం. పరిశ్రమలలో స్కిల్డ్ కార్మికులను కాకుండా సాధారణ కూలీలను విధులలో నిర్వహించడం. అలాంటి పరిశ్రమలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పోవడంతో ఇ లాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఇప్పటికైనా పరిశ్రమలపై కార్మికుల భద్రతకై కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు రక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మానవ అవశేషాల

# సజావుగా అప్పగించాలి

### –పటాన్చెరు ఏరియా ఆసుపత్రి మర్చురీనీ తనిఖీ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 6 (సిరి న్యూస్):** పటాన్చెరు మండలం, పాశ మైలారం సిగాచి పరిశ్రమంలో జరిగిన ప్రమాదంలో మృతుల గుర్తింపు ప్రక్రియ డిఎన్ఏ పరీక్షల ద్వారా కొనసాగుతున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏరియా ఆసుపత్రి లోని మర్చురీ నీ తనిఖీ చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కొనసాగుతున్న డిఎన్ఏ పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అంబులెన్స్ పోలీస్, ఎస్కార్టుతోపాటు మానవ అవశేషాలు అప్పగింత పనులు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చారు. బాధితులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, అగ్ని మాపక శాఖ, హైడ్రా సిబ్బంది ఇంకా శిథిలాల తొలగింపు ఇతర సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాగా ఇప్పటివరకు గుర్తించిన 42 మంది మృతులను, సంబంధిత కుటుంబ సభ్యులకు అధికారికంగా అప్పగించడం జరిగింది. ఇంకా 8 మంది గల్లంతైనవారిగా నమోదవగా, వారి డి ఎన్ ఏ నమూనాలకోసంఎదురుచూస్తున్నామని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన 18 మంది ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు.



# సిగాచి యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలి

- క్రిమినల్ కేసు పెట్టాలి
- బాధిత కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి
- ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి
- ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 6 (సిరి న్యూస్):** సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి వెంటనే అరెస్ట్ చేయాలని, మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో న్యాయ విచారణ జరపాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యం,బిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారయ్య టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు బోస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. పాశ మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటనపై జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల నాయకులు ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించి అనంతరం పరిశ్రమ సందర్శించారు.. పోలీసులు అడ్డుకోవడంతో పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది. దీంతో అనుమతించు ప్రమాద ఘటన స్థలానికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న జిల్లా ఎస్పీ పరితోస్ పంకాజ్తో మాట్లాడారు.. మృతి చెందిన వారి వివరాలు ఆచూకీ దొరకని వారి వివరాలు గురించి వివరించారు.. అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తామని నాయకులతో అన్నారు.. ఈ సందర్భంగా జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల నాయకులు పాలడుగు భాస్కర్, బాలరాజు శ్రీనివాస్, సూర్యం, మారయ్య, బోస్ మాట్లాడుతూ వర్షములో ప్రమాదం జరిగి అంతా పెద్ద ఎత్తున ప్రాణా నష్టం జరిగిన ఘటన దేశంలోనే కుదిపేసిందని చాలా బాధాకరమని అన్నారు.. ఇప్పటివరకు 42మంది కార్మికులు మృతి చెందారని, మరో 8మంది కార్మికుల ఆచూకీ దొరకలేదని అన్నారు. కార్మికుల భద్రత పట్ల పరిశ్రమ యాజమాన్యాలు నిర్లక్ష్యంతోనే ప్రమాదాల కారణం అవుతున్నాయని అన్నారు యాజమాన్యాల లాభా పేక్ష కోసం పరిశ్రమల ఇష్టానుసారంగా చట్టాలకు విరుద్ధంగా నడుపుతున్నారని అన్నారు. ఎక్స్పైర్ అయిన యంత్రాలు అనుభవం లేని కార్మికులను ప్రొడక్షన్లో వినియోగిస్తున్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తనిఖీలు చేయవలసిన అధికారులు యాజమాన్యాలతో కుమ్మక్కై తప్పుడు సర్టిఫికెట్లు ఇస్తున్నారని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలను తనిఖీ చేయకుండా యాజమాన్లకు అనుకూలంగా చట్టాల్లో మార్పులు చేస్తున్నారని అన్నారు సిగాచి ప్రమాద ఘటనకు యాజమాన్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత వహించాలని అన్నారు.. మృతి చెందిన బాధిత కుటుంబాలకు యాజమాన్యం ప్రకటించిన కోటి రూపాయలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు కేంద్ర ప్రభుత్వం 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమ కార్యదర్శి ఉప్పల శ్రీకాంత్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పాండు రంగారెడ్డి బి నాగేశ్వర రావు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ ప్రసాద్ నాయకులు పిల్లి శ్రీకాంత్, వెంకట్రాజం, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు..

సిరి ఫోకస్




# విద్యుత్ శాఖలో ఫైళ్లు మాయం!

## అక్రమాలకు అడ్డాగా మారిన సంగారెడ్డి విద్యుత్ శాఖ



- ఈఆర్‌ఓ కార్యాలయంలో మాయాజాలం
- నాలుగేళ్ళ ఫైల్స్ స్క్రాప్‌కు తరలింపు
- టెండర్లు, అనుమతులు లేకుండానే అమ్మకం
- సెలవు రోజున చక్కబెట్టిన వ్యవహారం
- అంతా తానై చక్రం తిప్పుతున్న అధికారి
- తోటి సిబ్బంది వారించినా తన పంథా తనదే..
- ఇదేం పెద్ద విషయం కాదంటున్న మరో అధికారి
- నిద్రమత్తులో ఉన్నతాధికారులు

### ఆ అధికారిదే ఇష్టారాజ్యం...

సంగారెడ్డి విద్యుత్ శాఖ ఈఆర్‌ఓ కార్యాలయంలో ఓ అధికారిదే పెత్తనం నడుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఓ ఉద్యోగి విధులకు ఎగనామం పెడుతూ నెలనెలా వేతనం పొందుతున్న వ్యవహారంలో సైతం తన అభయహస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. అసలు విద్యుత్ శాఖ ఈఆర్‌ఓ కార్యాలయంలో ఏం జరుగుతుందో కూడా ఆ శాఖ ఉన్నతాధికారులకు కూడా తెలియదంటే ఆశ్చర్యపోవాల్సిందే. ఈ తతంగాన్ని అంతా తనకు అనుకూలంగా ఒక ఉన్నతాధికారి మలుచుకొని అక్రమార్కుల నుండి పెద్ద మొత్తంలో అక్రమార్జనకు ఎగబడ్డారని తేటతెల్లమవుతుంది.

### సీఎండికి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం...

ఈఆర్‌ఓ కార్యాలయంలో ఏఏఓగా పనిచేస్తున్న ఓ అధికారి ఈ తతంగమంతా చక్కబెట్టినట్లు 2 మే, 2025న సీఎండికి ఫిర్యాదు చేసినప్పటికీ విచారణ చేయాల్సిన అధికారులు సైతం మౌనంగా ఉండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు కేసులలో ఎవిడెన్స్ గా చూపాల్సిన ఫైల్స్, వినియోగదారులు ఆర్టీఐ ద్వారా అడిగితే సమాచారం ఇవ్వకుండా విద్యుత్ చౌర్యం కేసులలో సాక్షాలు, ఆధారాలు ఉండకూడదన్న ఉద్దేశంతో తన ఇష్టానుసారంగా ఈఆర్‌ఓ కార్యాలయంలో రికార్డు ఫైల్స్ లేకుండా చేయడం జరిగిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ అధికారులు విచారణ చేపట్టకపోవడం గమనార్హం.

### ఇదేం పెద్ద విషయం కాదు.. లక్ష్మణ్, ఇంచార్జి డీఈ

సంగారెడ్డి విద్యుత్ శాఖలోని ఈఆర్‌వో కార్యాలయంలో జరిగిన ఫైళ్ళ మాయంపై ఇంచార్జి డీఈ లక్ష్మణ్‌ను సిరి ప్రతినిధులు వివరణ కోరగా...అదంతా పాత ముచ్చట..అది అసలు పెద్ద ఇష్యూ కాదని తేలికగా చెప్పడం జరిగింది. ఫైళ్ళను స్క్రాప్‌కు వేసేందుకు సంబంధించిన టెండరు, ఆర్డర్ కాపీ ఇవ్వమని అడగగా దానికి సంబంధించిన ఫైల్ మా దగ్గర లేదని మొదటగా చెప్పారు. తర్వాత విజిలెన్స్ అధికారుల దగ్గర ఉందని ఇంకొకసారి, సీఎండీకి పంపించామని, గతంలోనే దీనిపై విచారణ జరిగిందని దాటవేసే ప్రయత్నం చేశారు. స్క్రాప్ టెండర్ కాపీ గానీ, ఉన్నతాధికారుల ఆదేశాలతో స్క్రాప్ అమ్మిన ఆర్డర్ కాపీ నఖలు చూపించాలని అడుగగా అందజేస్తామని దాటవేసి, ఇప్పటి వరకు ఇవ్వకపోవడం వెనుక ఆంతర్యమ ేమిటో అర్థం చేసుకోవచ్చు.

(సంగారెడ్డి ప్రతినిధి - సిరిన్యూస్) : సంగారెడ్డి ఈఆర్‌ఓ కార్యాలయ పరిధిలో ఉన్న విద్యుత్ చౌర్యం కేసులు, అడిషనల్ లోడ్, ఓవర్ లోడింగ్, కేసులకు సంబంధించిన విద్యుత్ గణన అధికారులు నమోదు చేసిన కేసుల వివరాలతో కూడిన నెలవారి రికార్డులను ఈ ఆర్ ఓ కార్యాలయంలో భద్రపరుస్తారు. ఈ కార్యాలయంలో ఫైళ్లు కావాలన్నా, ఫైళ్లు స్క్రాప్ వేయాలన్నా ఉన్నతాధికారుల ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలి. ఇవేవీ అక్రమార్కులకు పట్టడం లేదు. ఇటీవల ఆదివారం సెలవు రోజున మిట్ట మధ్యాహ్నం ఒక లారీలో ఫైళ్లను స్క్రాప్ కు అమ్మి వేయడం జరిగింది. సహ ఉద్యోగులు ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా ఏ విధంగా రికార్డులు, ఫైల్స్ ఆఫీసు నుండి స్క్రాప్ కు వేశారని అడిగినప్పటికీ పొంతనలేని సమాధానాలు చెప్పడం జరిగింది. వాస్తవంగా టెండర్ వేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతి మేరకే ఈఆర్‌ఓ కార్యాలయంలోని రికార్డు ఫైల్స్ ని స్క్రాప్ వేయాల్సి ఉంటుంది. ఇవేవీ తమకు పట్టనట్టు ఆదివారం సెలవు రోజున ప్రైవేట్ వ్యక్తులతో రికార్డు ఫైల్స్ అన్ని కార్యాలయం నుండి ఖాళీ చేయించి లారీలో ఎత్తి స్క్రాప్ కు అమ్ముకోవడం జరిగింది. సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలు పుటేజీని పరిశీలిస్తే అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, ఈఆర్‌ఓ కార్యాలయంలో రికార్డు ఫైల్స్ మాయం అయ్యాయా..? లేవా..? అన్న విషయం బయటపడుతుందని వినియోగదారులు భావిస్తున్నారు.


### సీఎండీకి ఫిర్యాదుతో వెలుగులోకి

సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్యాలయ అధికారుల రూటే సపరేటుగా మారింది. జిల్లా విద్యుత్ కార్యాలయం ఈఆర్‌ఓ ఆఫీసులో ఏఏవోగా పనిచేస్తు న్న ఓ అధికారి విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా 16 మార్చి 2025 తన కార్యాలయంలో ఉన్న రికార్డు ఫైళ్లను విద్యుత్ శాఖ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా స్క్రాప్ కు అమ్మి వేయడం జరిగిందని సీఎండీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈఆర్‌ఓ కార్యాలయంలో విద్యుత్ శాఖకు, వినియోగదారులకు సంబంధించిన కేసుల ఫైళ్లు, వినియోగదారుల విద్యుత్ అక్రమ వినియోగం కేసుల వివరాలతో కూడిన ఫైల్స్ గత 4 సంవత్సరాల నుండి కార్యాలయంలో భద్రపరిచారు. సంగారెడ్డి ఈఆర్‌ఓ కార్యాలయ పరిధిలో ఉన్న విద్యుత్ చౌర్యం కేసులు, అడిషనల్ లోడ్, ఓవర్ లోడింగ్, కేసులకు సంబంధించిన విద్యుత్ గణన అధికారులు నమోదు చేసిన కేసుల వివరాలతో కూడిన నెలవారి రికార్డులను పూర్తిగా ఉన్నతాధికారుల అనుమతి లేకుండా సెలవు రోజున గుట్టుచప్పుడు కాకుండా ఒక లారీలో వేసి స్క్రాప్ కు అమ్మి వేయడం దారుణమైన విషయమని చెబుతున్నారు. అనంతరం సహ ఉద్యోగులు పలానా ఫైల్స్ ఏవి అని అడగగా ఆవి లేవని, స్క్రాప్ కు వేయడం జరిగిందని, ఇక్కడ ఫైల్స్ అందుబాటులో లేవు అని చెబుతున్నారు. ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా ఏ విధంగా రికార్డు ఫైల్స్ ఆఫీసు నుండి స్క్రాప్ కు వేశారని అడిగినప్పటికీ పొంతనలేని సమాధానాలు చెప్పడం జరిగింది. వాస్తవంగా టెండర్ వేసి ఉన్నతాధికారుల నోటీసుకు తీసుకెళ్లి వారి అనుమతి మేరకే ఈఆర్‌ఓ కార్యాలయంలోని రికార్డు ఫైల్స్ ని స్క్రాప్కు వేయవలసి ఉంటుంది. ఇవేవీ తమకు పట్టనట్టు ఆదివారం సెలవు రోజున ప్రైవేట్ వ్యక్తులతో రికార్డు ఫైల్స్ స్క్రాప్‌కు వేయడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులను ప్రశ్నించగా తమకేమీ తెలియనట్లుగా ఈ విషయం మీకు ఎలా తెలిసింది... ఈ విషయాలు ఏవీ ఇక్కడ జరగలేదని దబాయించే ప్రయత్నం చేశారు. కానీ ఆధారాలతో ఈ సమస్యకు పరిష్కారం కావాలంటే సంగారెడి జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించి వాస్తవాలను వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### కేసుల వివరాలు లేకుండా రికార్డులు మాయం..

సంగారెడ్డి ఈఆర్‌ఓ కార్యాలయంలో పలు విద్యుత్ వినియోగదారుల విద్యుత్ చౌర్యం కేసుల రికార్డులు కార్యాలయంలో అందుబాటులో ఉంచకూడదన్న దురుద్దేశంతోనే ఫైళ్ళను మాయం చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులకు పట్టం కట్టాలన్న ఉద్దేశంతో, వారిచ్చే తాయిలాలకు లొంగిపోయి కేసులకు సంబంధించిన ఆధారాలు కోర్టులకు గాని ఆర్టీఐ ద్వారా వేసిన సమాచారము ఎవరికి అందజేయకుండా రికార్డులను మాయం చేశారని పలువురు ఆరోపిస్తున్నారు.

# గులాబీ గూటికి హస్తం నేతలు!




- పార్టీ మారుతున్న మెదక్ కాంగ్రెస్ నాయకులు
- నేడు మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ సమక్షంలో చేరిక
- మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి నేతృత్వంలో చేరిక

**(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)** మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగలనుంది. నియోజకవర్గంతో పాటు మెదక్ పట్టణంలోని పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్‌ను వీడి కారెక్కనున్నారు. గతకొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న విబేధాలు, అంతర్గత కలహాల వల్ల పలువురు పార్టీ మారే యోచనలో ఉండగా దాన్ని నిజం చేస్తూ సోమవారం బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ సమక్షంలో గులాబీ జెండా వేసుకోనున్నారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేంద ర్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని పలువురు బీఆర్ఎస్‌లో చేరనున్నారు. గత 18 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గెలుపొందారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతలు బీఆ ర్ఎస్ లో చేరారు. అలాగే బీఆర్ఎస్‌కు చెందిన కార్యక ర్తలు, నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాల వల్ల బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని నాయకు లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత పది సంవత్సరాలుగా రాజకీయంగా అణచివేతకు గురయ్యా మనే భావనతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా కూడా ఇప్పటి వరకు నామినేటెడ్ పదవులు దక్కక పోవడం, ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లో చేరిన ఇతర పార్టీల నేతల పెత్తనం సహించలేక అంతర్గత కలహాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలోనే కొందరు పార్టీ కార్యకలాపాలకు దూరంగానే ఉంటూ వచ్చారు. ఈ విషయంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు పార్టీ కార్యకర్తలను ఏకం చేయడానికి ప్రయత్నించారు. అయితే తమకు పార్టీలో గుర్తింపు దక్కడం లేదని, గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినా తమకు ఎలాంటి పదవులు దక్కడం లేదనే అసంతృప్తితో కొందరు నేతలు బహిరంగంగానే విమర్శలు చేశా రు. ఈ విమర్శలను నిజం చేస్తూ సోమవారం వారం తా బీఆర్ఎస్‌లో చేరనున్నారు.

## నేడు మాజీ మంత్రుల సమక్షంలో...

మెదక్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరనున్నారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నేతృత్వంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. గత పది రోజుల నుండి బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అసంతృప్తులను, పాత గూటికి చెందిన వారిని సమన్వయం చేస్తూ గులాబీ కండువా కప్పుకునేందుకు ప్రయత్నం చేశారు. అయితే వీరంతా తమ సొంత నిర్ణయంతోనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు, ఎవరి పెత్తనం తమకు అవసరం లేదని మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌తో చర్చించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఎన్నికల సమయంలో పార్టీని వీడి కాంగ్రెస్ చేరిన కొందరు నేతలు తిరిగి పార్టీలో రావడాన్ని వ్యతిరేకించిన ఓ నేతను దృష్టిలో పెట్టుకొనే మాజీ మంత్రుల ముందు చర్చించినట్లు సమాచారం. అలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ దక్కిన తర్వాతనే వారంతా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిసింది. ఏదిఏమైనా స్థానిక సంస్థలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌కు తిరిగి వలస వెళ్ళడంతో బీఆర్ఎస్ బలోపేతం అవుతుందని ఆ పార్టీ వర్గీయులు భావిస్తున్నారు. అయితే కొందరి స్వార్థ రాజకీయాలను అడ్డుకున్నందుకే పార్టీ మారుతున్నారని, అలాంటి వారితో కాంగ్రెస్‌కు ఒరిగేది ఏదీ లేదని కాంగ్రెస్ వర్గీయులు విమర్శిస్తున్నారు.

# జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభమెప్పుడో?

## రూ. 1.56 కోట్లతో నిర్మాణం



**జిన్నారం, జులై 6 (సిరి న్యూస్):** జిన్నారం మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వినియోగంలోకి రావట్లేదు ఏడాది గడుస్తున్న ప్రారంభానికి నోచుకోలేదు ఐతే చిన్న చిన్న పెండింగ్ పనులు పూర్తి కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ భవనాన్ని ప్రారంభించి పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం పేదలకు వైద్య సేవలుదించాలని ఉద్దేశంతో మండల కేంద్రాలలో నిర్మించిన ఆరోగ్య కేంద్ర నూతన భవనం ప్రారంభానికి మోక్షం కలగడం లేదు. ఆరోగ్య సేవలను పెంపొందించడానికి ప్రభుత్వం కోటి 56 లక్షలు వెచించి నూతన ఆరోగ్య భవనాన్ని నిర్మించింది భవన నిర్మాణం పూర్తయి ఏడాది కావస్తున్న ప్రారంభోత్సవానికి మాత్రం మోక్షం కలగడం లేదు పాత భవనం శిధిలవస్థకు చేరడంతో నూతన భవన ఏర్పాటు పూర్తి చేశారు భవనంలో ఆధునాతన గదులను నిర్మాణం చేశారు భవనం ఎప్పుడు అందుబాటులోకి వస్తుందోనని మండల ప్రజలు ఎదురుచూపులు భవనం అందుబాటులోకి వస్తే పేదలకు మరిన్ని నాణ్యమైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది భవన సమీపంలో పెద్ద పెద్ద బండ రాళ్లు తొలగించకుండా అలాగే వదిలేశారు బండరాలను తొలగించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు భవనం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు ప్రజలు కొత్త భవనంలో వైద్య ఇంకా ఎప్పుడు అని ఎదురుచూస్తున్నారు.

### నిధులు ముందురైతే మిగిలిన పనులు పూర్తి చేస్తాం : మల్లేష్ ఏఈపిఆర్ జిన్నారం

**జిన్నారం మండల నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం దాదాపు పూర్తయింది. భవనంలో చిన్న చిన్న పెండింగ్ పనులు మాత్రమే ఉన్నాయి నిర్మాణ పనులకు సంబంధించి 16 లక్షలు మంజూరుకు ప్రభుత్వానికి నివేదికలు పంపించాం నిధులు మంజూరు కాగానే మిగిలిన పనులు పూర్తి చేసి భవనం ప్రారంభిస్తాం.**

# వాహనదారులు జర భద్రం?



**ఝరాసంగం జులై 6 (సిరి న్యూస్):** ఝరాసంగం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై నా వంతెన ప్రమాదకరంగా మారింది ఈ వంతెనకు అంత ఏర్పడి కొన్ని సంవత్సరాలు గడుస్తున్న అధికారులు, నాయకులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రానికి చదువుకోవడానికి వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు చదువుకోవడానికి, వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి ప్రజలు, అధికారులు నాయకులు వాహనదారులు ఈ వంతెన మీదగా ప్రతిరోజు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ మార్గంలోనే మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయానికి, రాష్ట్ర జిల్లా స్థాయి ఉన్నత అధికారులు నాయకులు, తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక మహారాష్ట్రలకు చెందిన భక్తులు తరచుగా వస్తుంటారు. అయినప్పటికీ ఈ వంతెన పరిస్థితిని వారు గమనించకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వంతెన మరమ్మతులు విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ప్రజలు ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని వంతెనకు మరమ్మత్తులు చేపట్టేలా సంబంధిత అధికారులకు సూచించాలని ప్రజలు కోరుతున్నారు.







# మైనింగ్ దందా!

**అందోల్ జూలై 6 (సిరి న్యూస్)** అందోల్ లో జోరుగా మైనింగ్ దందా కొనసాగుతుంది. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1141 భూమిలో నుండి రాత్రికి రాత్రి మైనింగ్ దందా అక్రమార్కులు కొనసాగిస్తున్నారు. అందోల్ రోడ్డు పక్కన ఉన్న నూతన వసుధ ఇంక్లీవ్ వెంచర్ లో టిప్పర్లతో జోరుగా మట్టి వెంచర్లో పోస్తున్నారు. అర్ధరాత్రి మైనింగ్ దందా చేసే అక్రమార్కుల పైన అధికారులు తక్షణమే చర్య తీసుకోకపోతే ప్రజాసంఘాలు యువజన సంఘాలు ఆధ్వర్యంలో సడక్ బంద్ చేస్తామని హెచ్చరిస్తున్నారు.



# డంపింగ్ యార్డ్ పై సమస్యపై ఆందోళన




### నేడు గ్రీన్ ట్రిబ్యునల్ అధికారులు రాక

**గుమ్మడిదల జూన్ 6 సిరి న్యూస్ :** గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి, ప్యారా నగర్ గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యపై గత ఆరు నెలలుగా గ్రామస్తులు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. డంపింగ్ యార్డ్ సమస్యపై పోరాటం కొనసాగిస్తు గ్రామంలో రిలే నిరాహార దీక్షను చేపట్టి 152 రోజుల పూర్తి చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరిగిన నాటి నుండి నల్లవల్లి గ్రామంలో మంచి చెడు లాంటి ఏ కార్యక్రమాలు జరిగినా గ్రామస్తులు మాత్రం వారి పోరాటంను ఆపలేరు. గ్రామం నుండి ఈ డంపింగ్ యార్డ్ మహమ్మారిని తరలించే వరకు మా ఉద్యమం ఇలాగానే కొనసాగుతుందని గ్రామస్తులు తెలిపారు. వారు తమ పట్టిమను కోల్పోకుండా కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం తో డంపింగ్ యార్డ్ పై గ్రామంలో జేఏసీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరుచుతూ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం నడుపుతున్నారు.

### నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అంటే ఏమిటి

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఒక చట్టబద్ధమైన సంస్థ ఇది పర్యావరణ పరిరక్షణ మరియు సహజ వరుణులకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించడం పై దృష్టి పెడుతుంది. 2010 నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం ఏర్పాటు చేయడం జరిగింది ఈ ట్రిబ్యునల్ లో ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తులు మరియు పిటిషన్లు పరిష్కరించే అధికారం వారికి కలదు.

### గ్రామస్తులందరూ విధిగా హాజరు కావాలి నల్లవల్లి జేఏసీ నాయకులు

నల్లవల్లి గ్రామస్తులందరూ విధిగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా తమ కంఠం వినిపించడానికి అందరూ హాజరు కావాలని నల్లవల్లి జేఏసీ నాయకులు కోరారు. సోమవారం ఉదయం 8 గంటలకు నేషనల్ గ్రీన్ ట్రిబనల్ (ఎంజిటి ) నుండి నల్లవల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నా డంపింగ్ యార్డ్ గురించి తెలుసుకోవడానికి కేంద్రానికి సంబంధించిన అధికారులు వస్తున్నారని తెలిపారు. నల్లవల్లి గ్రామంలోని ప్రజలందరూ విధిగా



పాల్గొనాలని వారు కోరారు. ఇన్ని రోజులుగా ఉద్యమం కొనసాగిస్తున్నందున తమకు వచ్చిన అవకాశాన్ని అందరు సద్వినియోగం చేయాలని కోరారు.

# ట్రాన్స్‌కో..జర దేఖో

## కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ పొంచి ఉన్న ప్రమాదం



ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచ లేకపోవడం మూలాన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గుమ్మడిదల పురపాలక సంఘంలోని ప్రాథమిక పాఠశాల వెనుక భాగంలో ఇండ్ల ప్రక్కన ట్రాన్స్ ఫార్మర్ కు కంచ లేకపోవడం మూలాన ప్రమాదం పొంచి ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పిల్లలు ఆటలాడుకోవడంతోపాటు పక్క నుండి రోడ్డు ఉండటంవల్ల నిత్యం పశువులు, గొర్లు, మేకలు ఆ ప్రాంతం నుండి ఎక్కువగా పోతుంటాయి. కాబట్టి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అసలే ఇది వర్షాకాలం వర్షం పడిన సమయంలో ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉంటుంది. ఈ విషయమై ట్రాన్స్ కో అధికారులు తగు చర్యలు తీసుకొని ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ వేసి ప్రమాదాలు నివారించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

( సిరి న్యూస్ గుమ్మడిదల )



# టమోత!

### ఆఫ్ సెంచరీ దాటి.. సెంచరీకి చేరువలో టమాట

- రైతుల కళ్ళల్లో ఆనందం
- సామాన్యుడి కళ్ళల్లో కన్నీరు

( సిరి న్యూస్ గుమ్మడిదల ) ప్రస్తుతం టమాటా ధర ఆప్ సెంచరీ కొట్టి సెంచరి చేరుకునే స్థాయిలోకి పరిగెత్తుతుంది. గత మూడు నెలల నుండి ఎన్నడూ లేని విధంగా టమాటా ధరలు హఠాత్తుగా పెరిగిపోవడంతో ప్రజానీకం తల్లడిల్లిపోతుంది. ప్రస్తుతం టమాట ధర మార్కెట్లో 50 రూపాయల పైబడి కిలో రేటు పలుకుతుంది. ఈ టమాటా ధరలు ఎప్పుడు పెరుగుతాయో ఎప్పుడు పతనం అవుతాయో ఎవరికీ తెలియదు. నిల్వ ఉంచుకునే అవకాశం లేకపోవడంతో వాటి ధరలు ఎప్పటికప్పుడు విక్రయించి రైతులు సొమ్ము చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో టమాటా ధర గిట్టుబాటు ధర లేకపోవడంతో పంట పొలాలలో కోయలేక మూగజీవాలకు అప్పగించడం, రోడ్లపైన పారపోయడం వంటి సంఘటనలు జరిగాయి. గత నెల రోజుల క్రితం 10 రూపాయలు పలికిన టమాటా కిలో ధర ప్రస్తుతం 50 రూపాయలు పలకడంతో టమాటాను నేడు సామాన్యుడు కొనలేని పరిస్థితికి చేరాయి. దీనితో ధర పెరగడం మూలాన రైతుల కళ్ళల్లో ఆనందం పెరిగింది. పండించిన పంటకు మద్దతు ధర వస్తుందని రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నాడు.

### సామాన్యుని కళ్ళల్లో కన్నీరు

కానీ టమాటా ధర ఒక్కసారిగా పెరగడం మూలాన సామాన్యుని కళ్ళల్లో కన్నీరు ఏర్పడుతుంది. ధనవంతులు, బడాబాబులు, సంపన్న వర్గాలు మినహాయిస్తే సామాన్యులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు పెరిగిన టమాటా ధరను కొనలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమాట రేటు అమాంతంగా పెరగడంతో సామాన్యుల జేబు చిల్లిపడటంతో కళ్ళల్లో నీళ్లు కారుతున్నాయి. టమాట రేటు మళ్ళీ ఎప్పుడు దిగివస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి సామాన్యులకు నెలకొన్నది.

### రైతు కళ్ళల్లో ఆనందం

టమాటా ధర చాలా రోజుల తర్వాత పెరగడం మూలాన రైతు కళ్ళల్లో ఆనందం కనిపిస్తుంది. గత కొన్ని రోజులుగా టమాటా పండించే రైతులు ధర లేకపోవడం మూలాన నష్టాలను చూసిన రైతులు ధర ఆశించిన స్థాయిలో పెరగకపోయినా 50 రూపాయలు పలకడం మూలాన కాస్త రైతు కళ్ళల్లో ఆనందం కనిపిస్తుంది. ఈదర ఇలాగే కొనసాగితే పెట్టిన పెట్టుబడి తో పాటు లాభాలు వచ్చే అవకాశాలుంటాయని రైతులు వాపోతున్నారు.





అందోల్ నుండి సాయిబాన్ పేట గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కి ఎలాంటి భద్రత లేకుండా అమర్చారు ఇక్కడ పశువులు కానీ మనుషులు వెళ్లేటప్పుడు ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా కనిపిస్తున్నాయి ఎలక్ట్రిసిటీ అధికారులు వీటి పైన చర్య తీసుకుని ట్రాన్స్ఫారంకి కంచ వేయాలని రోడ్డు వెంట వెళ్లే ప్రజలు అంటున్నారు ఈ వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటాయని వారు భయ ఆందోళనలకు గురవుతున్నారు.

అందోల్ (సిరి న్యూస్)




# ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా పనిచేయాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**వెల్దుర్తి జూలై 6 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని ఆయన అన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.అటెండెన్స్ రిజిస్టర్, ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బంది ని ఆదేశించారు. ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు



**చేగుంట, జులై 6 (సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలో ఘనంగా మొహరం వేడుకలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగానికి,పతిక అని, మహమ్మద్ ప్రవక్త మనవళ్లు , ఇమామే హసేన్, ఇమామే హుస్సేన్, విరోచిత త్యాగాన్ని స్మరించుకుం టూ జరుపుకునే పండుగ మొహరమని అన్నా రు, మొహరం పండుగ ఇస్లామిక్, క్యాలెండర్ లో మొదటి నెలలో హిందూ ముస్లిం, కలిసి జరుపుకునే పండుగ అని, కర్బలా యుద్ధంలో ఇమామ్ హుస్సేన్,అతని అనుచరుల మర ణాన్ని గుర్తు చేసుకునే పండగ మొహరం పం డుగ. కేవలం ముస్లింలకు, మాత్రం కాకుండా, ఇతర మతాల, కలుసుకుని జరుపుకున్న ముఖ్యమైన సంస్కృతిగా పండుగ అని అన్నా రు, మొహరం రోజున పీర్లలను ఉదయం డబ్బు లతో గ్రామంలో, విధుల్లో కుండా,ఊరేగింపుగా తీసుకెళ్తారు, కొన్ని ప్రాంతాల్లో భక్తులు,తమ విశ్వాసాన్ని, చాటుకోవడానికి, ఒళ్ళు కోసుకోవడం, కోరడలతో కొట్టుకోవడం, వంటి ఆచారాలు కూడా పాటిస్తారు అని అన్నా రు, మండలం ఎలాంటి ఆవాంఛనీయ సంఘ టన్ జరగకుండా చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో మహమూద్ అలీ, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ మొహమ్మద్ అలీ, షాబిల్,అలీ, అహ్మద్ అలీ, అజ్గర్ అలీ, జాఫర్, సాహెబ్, గౌస్, వాజిద్, సర్వర్, రఫీక్, సద్దాం, జానీ,షరీఫ్, బాబా,తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి



**శివంపేట్ జూలై 6 (సిరి న్యూస్) :** ప్రస్తుతం ఉన్న రోజుకి 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10 గంటలకు పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.. శివ్వంపేట స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో యాజమాన్యాలు తమ దోపిడినీ మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధంగా పేర్కొన్నారు.. ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు.. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు మోడీని,మోడీ విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు.. మరోవైపు ఈ జీవోలో రోజుకు నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్టు టైమును గంట నుండి అర గంటకు తగ్గించడం, లంచ్ బ్రేక్ ను 4 గంటలకు బదులుగా 6 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు.. కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.. కార్మిక హక్కుల్ని హరించే నాలుగు లేబర్ రద్దు చేయాలని ఈనెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏ. మహేందర్ రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు..

## జాతీయస్థాయి అండర్ 18 రగ్బీ పోటీలకు ఏడుగురు ఎంపిక




**చేగుంట జులై 6 (సిరి న్యూస్) :** సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 18 బాల, బాలికల, రగ్బీ పోటీల సెలక్షన్స్ లో మెదక్ జిల్లా నుండి ఏడుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కర్ణం గణేష్ రవికుమార్, మల్లీశ్వరి తెలిపారు. ఎంపికైన వారిలో చేగుంట మండలకేంద్రం లోని ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన నందిని,దీపిక, సంపూర్ణ, స్టాండ్ బై గా అంకిత ఉన్నారు.బాలుర విభాగంలో తూప్రాన్ లోని బాలుర,గురుకుల కళాశాల చెందిన విష్ణు, శ్రీ చరణ్, రాకేష్, కార్తీక్ స్టాండ్ బై గా సెలెక్ట్ అయ్యాడు. బాలికల పోటీలు ఈనెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు,ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్, లో జరిగే జాతీయస్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారని,అలాగే బాలురు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు డెహ్రాడూన్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు మెదక్ జిల్లా టీంకు కోచులుగా నవీన్, రంగీలా, వ్యవహరించారు. మెదక్ జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికైనందుకు చేగుంట స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ సుమతి, రజిత,తూప్రాన్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపల్ తారాసింగ్, హర్షం వ్యక్తం చేశారు.

## దౌంతి గ్రామాభివృద్ధి లక్ష్యం

- 77 వేలు విలువ చేసే సిమెంట్ కుర్చీలు అందజేత
- మొగుడంపల్లి ఆనంద్ గుప్తా




**శివంపేట్ జూలై 6 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని దౌంతి గ్రామంలో మొగుడంపల్లి ఆనంద్ గుప్తా తన సొంత నిధులతో 77 వేలు విలువ చేసే సిమెంట్ కుర్చీలను దౌంతి గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా మొగుడంపల్లి ఆనంద్ గుప్త మాట్లాడుతూ దౌంతి గ్రామ అభివృద్ధి తన లక్ష్యం అని అన్నారు. దౌంతి గ్రామ వృద్ధులను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ , వైకుంఠ దామం , గాంధీ విగ్రహం , నిత్యవసర సరుకులు పంపిణీ చేసే రేషన్ షాప్ , పోచమ్మ దేవాలయం దగ్గర, సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తన సంపాదనలో కొంత భాగం గ్రామ అభివృద్ధికి కేటాయించడానికి కృషి చేస్తానని మొగుడంపల్లి ఆనంద్ గుప్తా అన్నారు.

## రైతుల రక్షణకు పంటల
# బీమా అమలు చేయాలి

- ఆర్థిక పథకం కాదు
- రైతుకు భరోసా ఇచ్చే మానవతా చర్య





**నర్సాపూర్, జూలై 6 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఖరీఫ్ పంట కాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పంటల పెట్టుబడి తమ సంపాదన మొత్తాన్నీ ఖర్చు పెట్టి సాగులో నిమగ్నమై ఉన్న ఈ సమయంలో,పంటల బీమా లేకపోవడం వలన రైతులు తీవ్రమైన ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారు. ఈ ఖరీఫ్ నుంచే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన' (PMFBY)ను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు, రాష్ట్ర రైతు రక్షణ సమితి సలహాదారు మిరియాల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.. రాష్ట్ర రైతు రక్షణ సమితి పాకాల శ్రీహరిరావు మాట్లాడుతూ పంట నష్టానికి గురైన రైతులు పెట్టుబడి పెట్టిన రైతులకు సరైన దిగుబడి రాక ఎందరో రైతులు అప్పులు పాలై వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కౌలు రైతులు భూ యజమానికి కౌలు చెల్లించలేక తదుపరి పంటకు పెట్టుబడి సమకూర్చలేక కుటుంబ ఖర్చులు భారంతో నానా ఇబ్బందులు పడతాడు.ఒక్కసారి నష్టపోయిన రైతు తిరిగి స్థిరపడటానికి 34 పంటకాల సమయం పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పంట బీమా ఒక రక్షణ కవచంగా పనిచేస్తుంది. రాష్ట్రంలో 30% సాగు భూమిని బీమా పరిధిలోకి తీసుకుంటే రాష్ట్ర భాగస్వామ్యం కేవలం 760 కోట్ల పరిధిలో ఉంటుంది.4 .50% భూమికి బీమా వర్తింప చేస్తే కూడా రాష్ట్ర ఖర్చు ₹100 కోట్ల లోపే ఉంటుందని వరి, పత్తి, మక్క, శెనగ, వేరుశెనగ, సోయాబీన్, పప్పు దినుసులు వంటి ప్రధాన పంటలకు బీమా వర్తిస్తాయి. రైతులు తమవంతు ప్రీమియంను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం కూడా సమాన ప్రీమియాన్ని మిగతా భాగంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది అన్నారు.. ఇప్పటికే పంట రుణ మాఫీ, రైతు భరోసా పథకాలతో ప్రభుత్వం నుంచి సంకేతాలు పంపింది. అదే స్ఫూర్తితో పంటల బీమా అమలు చేస్తే, రాష్ట్రం నిజంగా రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత తీసుకున్నవారు అవుతారు.కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే PMFBY పథకాన్ని అమలు చేయాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి రైతు భీమా పెద్ద భారం కాదని వెంటనే పంటలకు బీమా చేయాలని రైతుల తరపున గట్టిగా డిమాండ్ చేస్తున్నాము అని ఇది రైతు ఆత్మగౌరవాన్ని కాపాడే సంకల్పంగా మారాలని అన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



**పెద్దశంకరంపేట జులై 6 (సిరి న్యూస్)** :తొలి ఏకాదశి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని రుక్మిణి విట్టలేశ్వర స్వామి మందిరంలో ఆదివారం ఉదయం నుండే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ఉదయం నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు.ప్రత్యేక పూజ కార్యక్రమాలు..హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.. భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు ఆలయ కమిటీ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఘనంగా మొహర్రం

- మొహరం వేడుకలకు రూ. 10వేలు అందజేత
- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



**శివంపేట్ జులై 6 (సిరీ న్యూస్)** శివంపేట మండలం బిజిలి పూర్ గ్రామంలో పదవ మొహరం వేడుకల్లో పాల్గొని పీర్లని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్‌గుప్తా మొహరం వేడుకలకి విరాళం 10000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాజల్ అజిజ్ పొచ్య కిషోర్ యాదవ్ ఆంజనేయులు యాదవ్ సాటర్ ఆరిఫ్ ఊసన్ మహమ్మద్ గ్రామ యువకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు అర్ధరహితం

- మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కృషి అందరికీ తెలుసు
- రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్



**రామయంపేట, జులై 6 (సిరి న్యూస్) :** మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో ఎంతో కృషి చేస్తున్నారని రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అన్నారు. అదే మా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పద్మ దేవేందర్ రెడ్డి చెప్పిన సాక్ష్యాలు ముమ్మాటికి అక్షర సత్యం అన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం అన్నారు. ఇందులో కనీసం అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హాయంలో చేపట్టిన పనులకు నేడు శంకుస్థాపనలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు అహర్నిశలు విష్ చేసి ప్రజలకు సేవ చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎన్నో సార్లు అధికారులను శైలులో అభివృద్ధి కోసం పద్మ దేవేందర్ రెడ్డి చేయడం కృషి అందరికీ గుర్తు ఉంటుందన్నారు. సొంత మండలం రామాయపేట అభివృద్ధి కోసం చేసిన పనులు ఎప్పటికీ ప్రజలు మర్చిపోలేరు అన్నారు. ఈ కార్యక్రమంలో బాదే చంద్రం. ఉమా మహేష్. అస్నుద్దిన్. చింతల రాములు. భూమ మల్లేశం. మర్కు దత్తు సగర. డాకి శీను. పాతూరి సిద్ధ రాములు. తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యుడి అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలి

**చిన్నశంకరంపేట, జూలై 6 (సిరి న్యూస్) :** ఏకలవ్యుడు అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలి అని ఏకలవ్య సంఘం సభ్యులు అన్నారు. చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో ఆదివారం ఏకలవ్యుని జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఏకలవ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ గురుభక్తిని చాటే గొప్ప మహోన్నతమైన వ్యక్తి మహాభారతంలో మహావీరుడు విల్లు విద్యలో సాటిలేని మహోన్నతమైన వ్యక్తిలా ఎరుకల జాతిని చరిత్ర పుటలల్లో చిరస్థాయిగా నిలిపిన మహోన్నతమైన వ్యక్తి ఏకలవ్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం సభ్యులు నర్సింలు శ్రీనివాస్ శ్రీకాంత్ గణేష్ శ్రీధర్ ప్రశాంత్ వేణు దాసు ఎల్లం కార్తీక్ నాయిని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని
# త్రిపుల్ ఐటీకి ఎంపిక



**వెల్దుర్తి, జులై 6 సిరి న్యూస్) :** మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి గ్రామానికి చెందిన విద్యార్థిని జి భావన బాసరలోని త్రిపుల్ ఐటికి ఎంపికయ్యారని, మండల విద్యాధికారి ఏ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు భావన ను అభినందించారు.వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భావన పదవ తరగతి పరీక్షల లో మండల స్థాయిలో 564 మార్కులతో ప్రథమ స్థానం పొందిదని, తను మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయ బృందం తెలియజేశారు.త్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వారంతా పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.



- పాఠశాల పరిశుభ్రంగా ఉండాలి
- విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

## కస్తూర్బా విద్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు

**వెల్దుర్తి జూలై 6, సిరి న్యూస్ :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలను ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థితో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టడంతో పాటు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమాచారం అందించి వైద్య సేవలు అందజేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి ఆదేశించారు. అన్ని కస్తూర్బా విద్యాలయాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను వ్యవసాయ పొలాల వద్దకు కానీ, కూలి పనికి పంపించవద్దని, బడిలో చేర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.





## నల్లపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**కౌడిపల్లి జులై 6 (సిరి న్యూస్):** మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు సకల సౌకర్యాలను కల్పించారు. జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం

- ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం

**సిద్దిపేట కలెక్టరేట్, జూలై 6 (సిరిన్యూస్) :** త్యాగానికి ప్రతీక మొహర్రం పండగ అంటూ మొహరం, పీర్లపండుగను పురస్కరించుకొని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ఆదివారం మొహర్రం చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. పండుగలు సంస్కృతి సంప్రదాయాలను సమాజాలకు పునరంకితం చేస్తూ జీవన విధానాన్ని కొనసాగిస్తాయని,మొహర్రం త్యాగానికి,ప్రజాస్వామ్యానికి, సామరస్యతకు,ఐక్యతకు అస్తిత్వానికి ప్రతీక అన్నారు. అందరూ కలిసిమెలిసి ఉండాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు.





## యువ శాస్త్రవేత్తకు ఓయూ పీహెచ్‌డీ పట్టా



**అల్లాదుర్గం. జులై 6 (సిరి న్యూస్) :** అల్లాదుర్గం మండల పరిధిలోని బహిరన్ దిబ్బ గ్రామానికి చెందిన నడుపుళ్ళ ప్రవీణ్ అతి చిన్న వయసులో జంతు శాస్త్రం విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి పి హెచ్ డి పట్టా పొందారు. ఎలుక మెదడుపై మోరిన్ ప్రభావంజీవ రసాయన, హిస్టోపథాలజికల్ అధ్యయనంపై, అనే అంశంపై ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి, సూపర్ విజన్ లో చేసిన పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టర్ పి హెచ్ డి పట్టా పురస్కారం అందజేసింది. మోరిన్ అనే సహజ ప్లేవ నాయిడ్ పదార్థం మెదడు కణాలలో ఆక్సిడేటివ్ స్ట్రెస్ ద్వారా కలిగే హాని నీ ఎలా తగ్గించగలదన్న అంశంపై శాస్త్రీయంగా విశ్లేషణ చేసి న్యూరో లాజికల్ రీసెర్చ్ లో కొత్తదారులు తీసుకెళ్లే పరిశోధన చేశారని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. మానవ మెదడుపై జాతీయ స్థాయిలో పరిశోధనలకు పునాది వేసే విధంగా పనిచేసి పలువురి శాస్త్రవేత్తలను ప్రవీణ్ అబ్బురపరిచారు. పర్యావరణ మిత్ర మైన ఔషధాల అభివృద్ధికి ఇది ఒక వినూత్న దిశగా పరిగణించబడుతుందని విశ్వ విద్యాలయ వర్గాలు తెలియజేసినట్లు ప్రవీణ్ తెలిపారు. గ్రామీణ నిరుపేద నేపథ్యం నుండి వచ్చిన అతడు చిన్ననాటి నుండి ప్రభుత్వ విద్యాలయాలలో చదువుతూనే గొప్ప శోధనను చేపట్టి విజయవంతంగా పూర్తి చేయడం గర్వకారణం అని, కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రొఫెసర్ అవ్వాలని గ్రామస్తులు ఆశిస్తున్నారు.



## న్యూరో ఫిజీషియన్‌కి గవర్నర్ సన్మానం

**సిద్ధిపేట ప్రతినిధి, జూలై 6 (సిరిన్యూస్) :** జిల్లా కేంద్రంలోని కేర్ హాస్పిటల్ కి చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ మణిదీప్ రావు కు, మెడికల్ రంగంలో అత్యుత్తమ సేవలందించినందుకు గాను మెడికల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ పురస్కారంను రాజ్ భవన్ లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణిదీప్ రావు మాట్లాడుతూ అవార్డు తన ఇది నిర్వహణకు మరింత తోడ్పాటు నిస్తుందని, ఈ అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇది మరింత ప్రేరణగా కలిగిస్తుందన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

- చుక్క రాములు

**సిద్ధిపేట టౌన్, జూలై 6 (సిరి న్యూస్) :** ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశంలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ చుక్క రాములు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ విధిగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సత్తా చాటాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆముదాల మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్‌రామ్



## • ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు, జూలై 6 (సిరి న్యూస్):** దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అఫ్జల్, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, శ్రీరాములు, షకీల్, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి, జులై 6 (సిరిన్యూస్) :** భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జివన్ రామ్ వర్ధంతి సందర్భంగా పస్తాపూర్ గ్రామంలో గల వారి విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్,నాయకులు శివకుమార్,యం.జైపాల్, శికారి గోపాల్,చెంగల్ జైపాల్,గఫార్,పవన్ కుమార్,దిలీప్,అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





**గుమ్మడిదల జులై 6 (సిరి న్యూస్) :** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని గుమ్మడిదల పారిశ్రామిక వాడలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. పురపాలక సంఘం గుమ్మడిదలలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, వాసు దేవ రెడ్డి, చంద్రారెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,జైపాల్ రెడ్డి, సాయి యాదవ్, మురళి యాదవ్, ఉపేందర్ రెడ్డి,వాసు యాదవ్, అరవింద్ రెడ్డి, దొమడుగు రమేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉల్లాసం

• సూర్య క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాదిరి పృథ్విరాజ్



**పటాన్‌చెరు, జులై 6 (సిరి న్యూస్):** క్రీడలతోనే వ్యక్తి పరి పూర్ణత సాధిస్తారని ఎండీఆర్ యువసేన పటాన్‌చెరు పట్టణం లోని ఢిల్లీ ప అధ్యక్షులు మాదిరి పృథ్వి రాజ్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక బ్లిక్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అకాడమీ వ్యవస్థాపకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి. క్రీడలు విద్యార్థులలో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. ఈ తరహా అకాడమీలు వారికి ఉత్తేజాన్ని కలిగిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ప్రపంచస్థాయి సదుపాయాలు ఏర్పడటం అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లు ఇక్కడి నుంచే రావాలని ఆశిస్తున్నాను, అని తెలిపారు.అకాడమీ నిర్వాహకులు మాట్లాడుతూ, బాలబాలికలకు ప్రొఫెషనల్ స్థాయిలో క్రికెట్ శిక్షణ అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, దీనికోసం ప్రఖ్యాత కోచ్‌లు, v ఆధునిక సదుపాయాలతో ఈ అకాడమీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో DPS చైర్మన్ భీమ్ సేన్, పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ వినాయక్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ గౌడ్ , డాక్టర్ రాజ్ కుమార్ , ప్రణయ్ గారు, పవన్ గారు, దుబెయి, శ్రీనివాస్ , రాజు, సూర్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# లక్ష తులసి దళ అర్చన





**గుమ్మడిదల జులై 6 (సిరి న్యూస్) :** తొలి ఏకాదశి పండుగ పర్వదినంను పురస్కరించుకొని ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష తులసి దళ అర్చన పూజను నిర్వహించారు. తొలి ఏకాదశి పండుగ కావడంతో చాలామంది మహిళలు ఉపవాస దీక్షలో ఉంటూ స్వామివారిని దర్శించుకోవడంతో పాటు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు నరసింహాచార్యులు, రంగనాథ చార్యులు, అచ్యుతాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, కాల కంటి రవీందర్ రెడ్డి, కోశాధికారి పోచు గారి రవీందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి రాకేష్ కుమార్, కావలి ప్రభాకర్ యాదవ్, సంజీవ రెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## యోగాతో మానసిక ఉల్లాసం..
# జ్ఞాపకశక్తి అభివృద్ధి



**గుమ్మడిదల జులై 6 (సిరి న్యూస్) :** ప్రతిఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతుందని వివేకానంద స్వచ్ఛంద సేవ సమితి వ్యవస్థాపకులు, యోగా గురువు సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి విద్యార్థులకు సూచించారు. కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన పిరమిడ్ (ప్రతిభకు)కు నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యోగ గురువు మాట్లాడుతూ బాల్య బాలికలు ప్రతిరోజు యోగా సాధన చేయడం వలన ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని సూచించారు. యోగా సాధన వలన ముఖ్యంగా విద్యార్థులు చదువుపై ఏకాగ్రతతో పాటు జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుంది అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ఉపాధ్యాయులు, సంతపురం కృష్ణ, డాక్టరేట్ అవార్డు గ్రహీత విష్ణువర్ధన్, కుమ్మరి వెంకటేష్, రెడ్డిపల్లి అశోక్, పాల్గొనడం జరిగింది

# సంగారెడ్డి పశు వైద్యశాలలో జునోసిస్ డే



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 6 (సిరి న్యూస్):** సంగారెడ్డిజిల్లా పశు వైద్యశాల లో ప్రాణాంతకమైన పిచ్చి కుక్క కాటు ద్వారా సంక్రమించే రేబీస్ వ్యాధి రాకుండా నివారించేందుకు ఉద్దేశించిన ఉచితటీకా మందును ఇచ్చే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమమును జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డా.వసంత కుమారి ప్రారంభిస్తూ పెంపుడుకుక్కల యజమానులతో, రైతులతో మాట్లాడుతూ-1885 వసంవత్సరము జూలై 6 వతేదీన మొదటిసారిగా లూయిస్, పాశ్చర్ అనే శాస్త్రవేత్త యాంటీరేబోస్ టీకాను పిచ్చికుక్క కాటుకు గురైన ఒక బాలుడికి ఇన్ని విజయవంతంగా ఇవ్వశం జరిగింది. అందువల్లనే ప్రతి సంవత్సరము జూలై నెల 6వ తేదీన జూనోసిస్ డే ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు అని చెప్పారు. ఇంకా మాట్లాడుతూ జూనోసిస్ అనగా జంతువులు, పశు పక్ష్యాదుల ద్వారా మనుషులకు సోకే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారనీ, ఈ పదం గ్రీకు భాషనుండి వచ్చిందని తెలిపారు. డా. మునీర్ అహమద్, జిల్లా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుత్రూ పశు పక్ష్యాదులు, జంతువుల ద్వారా మనుషులకు సంక్రమించే వ్యాధులు సుమారు 200కు పైగా వున్నాయనీ, ఉదాహరణకు వాటిలో ముఖ్యంగా రేబీస్, క్షయ (టిబి), మెదడు వాపు వ్యాధి, మశూచి (పాక్స్), బూ సెల్లోసిస్, బర్డ్ ఫ్లూ, ఆంథ్రాక్స్ లాంటివి సంక్రమిత వ్యాధులనీ, అందరూ జాగ్రత్త వహించాలనీ కోరారు. పెంపుడు కుక్కల యజమానులందరూ తమతమ కుక్కలకు చీకాలు వేయించు కునే ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలనీ, తద్వారా ప్రాణాంతకమైన రేబీస్ వ్యాధిని రాకుండా నివారించుకోవచ్చని సూచించారు. నేటి ఈ కార్యక్రమములో సుమారు 225 కుక్కలకు ఉచితముగా యాంటీ రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమములో డా.పవన్, ఏ.డి. (జిల్లా పశు రోగ నిర్మారణ లాబోరేటరీ), సంగారెడ్డి, డా. అజిత్ చంద్రు, కనకలక్ష్మి, సిబ్బంది డిస్మాన్, శోభ సమమైద్యా విద్యార్థులు శ్రీయ, అలేఖ్యలు పాల్గొన్నారు.

# మద్దూరి అనిల్ స్మారక కబడ్డీ టోర్నమెంట్



**అందోల్ జులై 6 (సిరి న్యూస్):** మద్దూరి అనిల్ స్మారక కబడ్డీ టోర్నమెంట్ రెండు రోజులుగా జరిగాయి . తాలుకొస్తాయి కబడ్డీ పోటీలో సుమారుగా 28 జట్లు నమోదు చేసుకోగ 24 జెట్లు పాల్గొనడం జరిగింది .ఇందులో మొదటి బహుమతిగా జోగిపేట్ ఏ, టీం 10.000వేల రూపాయలతో పాటు కప్పు కూడా గెలుచుకున్నారు. రెండో బహుమతిగా అనిల్ ఫ్రెండ్స్ 5000 రూపాయలు తీసుకు న్నారు. ఈ సందర్భంగా తాలుక లక్ష్మణ్ మాట్లాడుతూ తారక స్థాయిలో కాకుండా జిల్లా స్థాయి లో రాష్ట్రస్థాయిలో క్రీడలు ఆడా లన్నారు, అంతేకాకుండా క్రీడాకారులకు ఏది అయినా ఆర్థిక సాయం కావాలన్నా నా వంతు సహాయం నేను చేయగలనని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాల్క లక్ష్మణ్ అన్నారు. ఈ టోర్నమెంట్లో నా వంతు సాయం క్రీడాకారులకు టీ షర్టు ప్రధానం చేశాను అని అన్నారు. అంతేకాకుండా మద్దూరి అనిల్ ఈరోజు మన మధ్యలో లేడని ఎంతో బాధగా ఉంది అని ఆయన ఒకసారి గుర్తు చేశారు. మద్దూర్ మద్దూర్ అనిల్ తల్లి జానమ్మ ఎలాంటి ఆపదలో ఉన్న ప్రభుత్వం నుండి గాని మా నుండి గాని ఆర్థిక సాయం అందజేయడానికి మేము ముందుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కుపెడ్ డైరెక్టర్ శేరీ జగన్ మోహన్ రెడ్డి, జోగిపేట ఎస్సై పాండు, మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాలుక లక్ష్మణ్, మద్దూరి జానమ్మ ,అందోల్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పిటి కృష్ణ, శ్రీనివాస్, మరియు వివిధ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 8న నాయి బ్రాహ్మణ సేవా సంఘం

# ఆధ్వర్యంలో బోనాలు

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 6 (సిరి న్యూస్) :** ఆషాడమాస బోనాలను నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న మంగళవారం నిర్వహించనున్నట్లు నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం నాయకులు సుకుమార్ తెలిపారు. బోనాల సన్నాహక సమావేశాన్ని ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆషాడ మాస బోనాల సమర్పణలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సాంప్రదాయాల మేరకు నాయి బ్రాహ్మణులు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం తప్పనిసరి అని గుర్తు చేశారు. నాయి బోనాల ఊరేగింపులో నాయి సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొ నాలని ఈ సందర్భంగా కోరారు. బోనాల ఊరేగింపు స్థానిక ఐబి అతిథి గృహం నుండి ప్రారంభమై నల్ల పోచమ్మ మందిరం గుండా అస్తబల్ రేణుక ఎల్లమ్మ ఆలయం వరకు కొన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళ విభాగం నాయకురాలు సుధామణి, నాయకులు యాదయ్య, సత్యం, సాయినాథ్, రాజారామ్, దత్తయ్య, కిరణ్, నాగభూషణం, గోపాల్, నర్సింలు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## మొహర్రం సందర్భంగా షర్బత్ పంపిణీ



**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మొహరం పండుగ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి టి జి ఐ ఐ సి చైర్మన్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన షర్బత్ ను పట్టణ ప్రజలకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన టి జి ఐ సి చైర్మన్. ఉప్పర్ బజార్ దర్గా వద్ద ఆఫీస్ షేక్ షఫీ, అన్వర్, సజ్జు భాయ్, జిలాని నిర్వహణలో, నిర్వహించిన షర్బత్ కంపెనీ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, కాంగ్రెస్ నాయకులు తాహిర్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్, కుతుబ్, బాబా హస్మి గౌస్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయంలో జడ్జి పూజలు



**రాయికోడ్,జూలై 6 (సిరి న్యూస్) :** రాయికోడ్ లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం జహీరాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కవితాదేవి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి కి ఆలయ అర్చకులు, పూజారులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు కులకర్ణి జడ్జి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై నారాయణ ఆలయ ఈఓ శివ రుద్రయ్య స్వామి జూనియర్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

## అంకితభావ సేవలు

# చిరకాలం గుర్తుంటాయి

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ నరోత్తం

**సంగారెడ్డి, జులై 6 (సిరిన్యూస్) :** జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ గార్డెన్ కన్వెన్షన్ సెంటర్ లో ఈ రోజు జరిగిన ఇరిగేషన్ సర్కిల్ మెదక్,ఎఫ్.ఏ.సి.ఇరిగేషన్ సర్కిల్ సంగారెడ్డి ఎస్.ఇ.గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన బి.యేసయ్య ఆత్మీయ అభినందన సభలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు పాల్గొని యేసయ్య దంపతులను శాలువా,పుష్ప గుచ్ఛం సత్కరించి,వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఇరిగేషన్ శాఖలో వారు అందించిన సేవలు ఆమోగం అని అన్నారు.






# నెహెమ్యా రాజారత్నంకి సన్మానం

**కొండాపూర్, జూన్ 6 (సిరి న్యూస్) :** కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామంలో ఈరోజు డాక్టర్ ప్రొఫెసర్ నెహెమ్యా రాజరత్నం గార్లకు పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించడం జరిగింది. డాక్టర్ నెహెమ్యా రాజరత్నం గారు హైదరాబాద్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేసి జూన్ 30-06-2025 న తారీఖున రిటైర్మెంట్ తీసుకోవడం జరిగింది. ఆ సందర్భంగా ఈరోజు చెర్లగోపులారం గ్రామంలో రిటైర్మెంట్ సందర్భంగా వారిని పిలిపించి సత్కరించి సన్మానించడం జరిగింది. ఈకార్య క్రమంలో గోప్లారం ,,డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ అండ్ విజిలెన్స్ కమిషన్ మాజీ మెంబర్ గారు, మరియు సంగారెడ్డి మండలం ఇంద్రకరణ్ మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఎం బిక్షపతి గారు, మరియు నగేష్ ముదిరాజ్ బీసీ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ గారు బిఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గం నాయకులు,మన్న బాబు , రూప , ఎం స్వామి దాస్, పి ప్రభాకర్, మరియు క్రైస్తవ కుటుంబాలు సంఘస్తులు, యువకులు మహిళలు క్రైస్తవ సోదర సోదరీ మణులు చెర్లగోపులారం గ్రామ యువకులు, హైదరాబాద్ యూనివర్సిటీలో ప్రొఫెసర్గా సేవలందించి పనిచేసే రిటైర్మెంట్ అయినటువంటి డాక్టర్ ప్రొఫెసర్ నెహెమ్యా రాజరత్నం గారు యూనివర్సిటీలో మరియు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రిలో , క్రైస్తవ సంఘస్తులకు ఆయన చేసిన సేవా కార్యక్రమాల్ని గుర్తు చేస్తూడాక్టర్ ప్రొఫెసర్ నెహ్యెమ్యా రాజరత్నం గారు మాట్లాడుతూ చర్ల గోపులారం గ్రామస్తులు నాకు సత్కరించి సన్మానించినందుకు వారికి నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. చర్ల గోపులారం సంఘస్తులు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలతో శాలువాలతో సత్కరించి సన్మానించినారు.

# కాసాలలో ఘనంగా పస్కా పండుగ

**హత్నూర, జులై 6 (సిరి న్యూస్) :** హత్నూర మండలం కాసాల దక్షిణ ఇండియా సంఘం (సిఎస్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా పస్కా పండుగ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘస్తులు అందరూ కలిసి చర్చి నుండి గ్రామ శివారులో గల పచ్చని పొలాలకు అందరూ కలిసి నూతన వస్త్రాలు ధరించి పిల్లలు పెద్దలు ఘనంగా పస్కా పండుగను ఆచరించారు. ఈ సందర్భంగా రేవ బి కాంతారావు, రెవ అమృత రావు, గురువులు మాట్లాడుతూ ఐగుప్తు దేశంలో ఇశ్రాయేలీయులు బానిసత్వంలో ఉన్నప్పుడు దేవుడు మరణాన్ని తప్పించడానికి మస్కాను ఏర్పాటు చేసిండు గొర్రెనైనా మేకనైన బలిదానం చేసి దాన్ని వండుకొని కుటుంబాల వారిగా తినాలని దాని రక్తం గృహపకరణాలకు గుర్తులుగా ఏర్పాటు చేసి పస్కా పండుగను ఆచరించాలని వాక్యోపదేశం చేశారు. ఆస్టరేట్ స్టువర్డ్ రోడ్డె లక్ష్మయ్య, పాస్టరేట్ కమిటీ పాముల భాస్కర్, నాయకోటి ప్రభాకర్, సంఘ పెద్దలు సామేల్, సంజీవరావు, వివేకానంద సాగర్, భాస్కర్, సుభాష్, అలెగ్జాండర్, సుధాకర్, గిరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# సిగాచి ప్రమాదం.. 41కి చేరిన మృతుల సంఖ్య

**పటాన్ చెరువు, జులై 6 (సిరి న్యూస్) :** పాశమైలారం సిగాచీ ఫార్మా ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా జితేందర్ అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. దీంతో మృతుల సంఖ్య 41కి చేరింది. మరో 11 మంది ఆచూకీ లభించలేదు. మరికొందరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

## దౌల్తాబాద్‌లో కుల మతాలకు
# అతీతంగా పీర్ల పండుగ



**హత్నూర, జులై 6 (సిరి న్యూస్) :** హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్, సిరిపుర, కాసాలా, హత్నూర, కొన్యాల, పన్యాల బడంపేట్ గోవింద్ రాజ్ పల్లి, వడ్డేపల్లి, చింతల చెరువు పలు గ్రామాల్లో ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు నిర్వహించారు. అనంతరం మంగాపూర్, దౌలాపూర్ నుంచి పీర్లను ఊరేగింపులు చేస్తూ దౌల్తాబాద్ గ్రామానికి చేరుకొని గ్రామ చావిడి వద్ద అందరూ ఆటల పాటలతో కలిసిమెలిసి గ్రామంలో ఆదివారం ఘనంగా ఊరేగింపులు చేశారు. కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి జరుపుకునే పండుగలలో " మొహర్రం “ (పీర్ల) పండుగ ప్రతి గ్రామంలో ముందు వరుసలోనే ఉంటుంది. హస్సేన్, హుస్సేన్ త్యాగమే మొహర్రం అని అంటారు. మలీదా, షర్బత్, రోట్ కొబ్బరి కుడకలు, దట్టీలు, పిర్లకు ప్రసాదంగా సమర్పిస్తారు. కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన హస్సేన్, హుస్సేన్ సంస్మరణార్థం కోసం ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉండి (రోజా) భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేస్తారు.

# కేతకిలో జడ్జి పూజలు



**ఝరాసంగం జులై 6 (సిరి న్యూస్) :** దక్షణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం తొలి ఏకాదశి పరిష్కరించుకొని జహీరాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపురం ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆవరణ లోని అమృతగుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి అభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కానుకుంటలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వేడుకలు



**గుమ్మడిదల, జులై 6 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలం పరిధిలోని కానుకుంట గ్రామంలో భారతీయ జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీ పలుగు గోవర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆయన ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే ఎన్నిక ఉండాలనే ఆయన ఆలోచన విధానమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు శ్రీ తలారి ప్రవీణ్ కుమార్ భూత్ అధ్యక్షులు సొమ్ముల యాదగిరి, నాగరాజు నాగరాజు, తోటపల్లి సాయి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.